స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

స్మైల్
సూపర్ స్పెషాలిటీ
ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర, రామేశ్వర్రెడ్డి నగర్, నెల్లూరు - 524003.
- కేవలం ఒకే ఒక్క రోజులో స్మైల్ డిజైనింగ్
- ఒక్క రోజులో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట
- ఒక్కరోజులో Teeth Whitening
- ఒక్కరోజులో పళ్ళ సెట్టు అమర్చుట
Ph : 0861 : 2330949, 2344693, 9246434447

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 10 7-3-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-



D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# కెసిఆర్ వుచ్చులో చిక్కిన వైఎస్!

టిఆర్ఎస్ ఎమ్మెల్యేల రాజీనామాలతో రాష్ట్ర రాజకీయం తీరు తెన్నులు మారిపోయాయి. బెదరించడానికో, భయపెట్టడానికో బుకాయిస్తున్నాడే తప్ప అంతమంది చేత రాజీనామా చేయించడం కెసిఆర్ తరమా అనుకున్నారు అందరూ. నలుగురు ఎమ్పీలు, 16 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఒకేసారి తమ పదవులకు రాజీనామా చేయడం రాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పరిణామం. దీనివల్ల ఢిల్లీలో ప్రధానమంత్రికి కానీ, భాగ్యనగరంలో ముఖ్యమంత్రికి కానీ పదవీ గండం రాక పోవచ్చు. ప్రభుత్వాలు పడగొట్టే సంఖ్యాబలం కాకపోవచ్చు. కానీ దీని ప్రభావం రేపటి ఎన్నికల మీద, ఆ పిమ్మట ఏర్పడబోయే ప్రభుత్వాల మీద తీవ్రంగా వుండబోతుందన్నది కాదనలేని నిజం.

ఇప్పుడేమిటి పరిస్థితి? ఈ సవాలును ఎదుర్కోవడం ఇటు కాంగ్రెస్ పార్టీకి, అటు తెలుగుదేశం పార్టీకి కూడా తలకు మించిన భారంగా కన్పదుతున్నది. తీవ్రమైన గందరగోళానికి గురౌతున్నాయి రెండు ప్రధాన పార్టీలు కూడా. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అయితే, ఉచ్చులో చిక్కుకున్న జింక పిల్ల వలె విల విల లాడిపోతున్నాడు. ఏమి చేయాలో, ఎట్లా సమస్య పరిష్కరించుకోవాలో అర్థం కాని అయోమయం. ఖాళీ అయిన స్థానాలకు ఉప ఎన్నికలు జరపాలా, వద్దా అన్నది చిక్కు ప్రశ్న. జరిపితే, కాంగ్రెస్‌కు ఎన్ని స్థానాలు వస్తాయో తెలియదు. తెలంగాణా వాదం ప్రతిపాదికగా జరిగే ఎన్నికలు కాబట్టి ఏమీ రాకపోయినా ఆశ్చర్యం లేదు. అన్ని స్థానాలలో ఓటమి అంటే, కాంగ్రెస్ పని గోవిందా అనే ప్రచారం జరుగుతుంది. రేపటి ఎన్నికలకు అది మరణ శాసనం క్రిందే లెక్క. అట్లని వాయిదా వేయిద్దామా అంటే, ఎన్నికల కమీషన్ తమ మాట వింటుందో, లేదో తెలియదు. సాధారణ ఎన్నికలకు ఏడాది పైగా సమయం వున్నప్పుడు, ఖాళీ అయిన స్థానాలకు ఆరు నెలల లోపల ఉపఎన్నిక జరపాలన్నది రాజ్యాంగ నియమం. ఆ లెక్కలో చూస్తే, అసెంబ్లీ, పార్లమెంటులు రెండింటికీ వచ్చే ఏప్రిల్ వరకు వ్యవధి వుంది. అంటే సంవత్సరం కంటే ఒక నెల అధికం. అందువల్ల వాయిదా వేయడం సాధ్యం కాక

తొరవ 4వ పేజీలో

## కాంగ్రెస్ 125 - టీడిపికి తొంభయ్యే!

నెల రోజుల క్రితం ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి జరిపించిన ఒక సర్వేలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌కు 125 స్థానాలు మించి రావని తేలింది. ఆ నివేదికను అంతరంగికులైన కొందరు ఎమ్మెల్యేలు, కీలక అధికారులకు చూపించి మనం చాలా కష్టపడవల్సి వుందని హెచ్చరించాడు ముఖ్యమంత్రి. దాని తర్వాతే రైతులకు పంట బోనస్ పథకం ప్రకటించారు. అట్లయినా పరిస్థితి మెరుగు పడుతుందని ఆశ. ఇదిట్లావుంటే, నారా చంద్రబాబు నాయుడు ఒక కార్పొరేట్ సంస్థ చేత ఒక సర్వే జరిపించాడు. అందులో తెలుగుదేశం పార్టీకి నికరంగా 90 స్థానాలు మాత్రమే వస్తాయని తేలిందట. పార్టీలోని అతి ముఖ్యులనుకున్న

తొరవ 14వ పేజీలో



# పరిహారం ఫలహారమయ్యింది!

శరవేగంతో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కృష్ణపట్నం ఓడరేవు, దానికి అనుబంధంగా ఏర్పాటవుతున్న పరిశ్రమల కోసం సేకరించిన భూముల విషయంలో లెక్కలేనన్ని గందరగోళాలు, గూడుపుఠాణీలు జరిగాయి. దీని మూలంగా వాస్తవ బాధితులకు అన్యాయం జరుగగా, బినామీలు లక్షాధికారులయ్యారు. ఈ కుంభకోణంలో రెవిన్యూ అధికారులు కోటీశ్వరులైతే వారికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, దళారులు లెక్క పెట్టలేనంత సొమ్ము వెనుకేసుకున్నారు.

కృష్ణపట్నంలో ఓడరేవుతోపాటు




కుంభకోణానికి కేంద్ర బిందువు ముత్తుకూరు తహసీల్దార్ కార్యాలయం.

ముత్తుకూరు మండలంలోనే 4వేల మెగావాట్లు, 1400 మెగా వాట్లతో రెండు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటవుతున్నాయి. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు 2500 ఎకరాలు, ఓడరేవు కోసం 1100 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. ఇంతవరకూ బాగానే ఉన్నా రైతుల నుంచి సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించే విషయంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఓడరేవు నిర్మాణం కోసం అధికశాతం పట్టా భూములు సేకరించారు. ముత్తుకూరు మండలంలోని రామలింగాపురం, బేసిన్, పాదర్తి పాళెం, ఆదాలనగర్, చిల్లకూరు మండలం మిద్దేరేవు గ్రామస్తులు తమ భూములతోపాటు తాము నివాసముండే గ్రామాలను సైతం ఖాళీచేసి వెళ్లాల్సిన పరిస్థితి.

ఈ గ్రామాలను ఖాళీచేసిన నిర్వాసితుల కోసం ముత్తుకూరు సమీపంలో గృహాలు నిర్మిస్తున్నారు. నిర్వాసితుల కోసం పక్కా గృహాలు నిర్మించేందుకు సేకరించిన భూములు సిజెఎఫ్ఎస్ పథకానికి చెందినవి. ఈ భూములను ఇందిరమ్మ పథకం కింద నిర్మించే గృహాల కోసమని ప్రకటించి తక్కువ ధరకు రైతుల నుంచి రెవిన్యూ అధికారులు సేకరించారు. పోర్టు యాజమాన్యం అసైన్డు, సిజెఎఫ్ఎస్ భూములు అనే తేడా చూడకుండా ఎకరాకు ఆరు లక్షల 50వేల రూపాయల వంతున పరిహారం చెల్లించింది. అయితే ఈ మొత్తాన్ని నొక్కేసిన అధికారులు, గ్రామస్తులకు ఎకరాకు కేవలం 4లక్షల 50వేల రూపాయల చొప్పున చెక్కులను మహా తెలివిగా అందించారు.

ఇందిరమ్మ పథకం కింద నిర్మించే పక్కా గృహాల కోసమని సేకరించిన తమ పట్టా భూములను ఓడరేవు నిర్వాసితులకు కేటాయించి తమకు అన్యాయం చేశారంటూ ముత్తుకూరు తహశీల్దార్‌ను రైతులు శాపనార్థాలు పెడుతున్నారు. ముత్తుకూరు తహశీల్దార్ శ్రీనివాసమూర్తికి కలెక్టరేట్‌లో ఛీరుంది. దీంతో ఆయన ప్రభుత్వ నిబంధలను ఉల్లఘించింది, ప్రజలకు చెల్లించాల్సిన నష్టపరిహారం విషయంలో అవినీతి అక్రమాలకు పాల్పడినా అడిగేవారు కానీ, చర్యలు తీసుకొనే వారు కానీ లేరు.

నేలటూరు – కృష్ణాపురం మధ్య నిర్మిస్తున్న విద్యుత్ కేంద్రాల కోసం సేకరించిన భూముల్లో కోట్లాది రూపాయలు చేతులు మారాయి. గతంలో మండలంలోని రైతులకు ప్రభుత్వం సిజెఎఫ్ఎస్, అసైన్‌మెంట్ భూములను వందల ఎకరాల్లో పంపిణీ చేసింది. ఈ భూముల్ని కొంత మంది సాగు చేసుకోగా మరికొందరు రైతులు అమ్మేసుకొన్నారు. ప్రస్తుతం ఈ భూములను కూడా విచిత్రంగా సేకరించి నష్టపరిహారం అందించారు. వాస్తవానికి ఈ భూములకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ నష్టపరిహారం అందించేందుకు జరిగిన పరిశీలనలో అధికారులు చేతివాటం బాగా ప్రదర్శించారు. గ్రామాలలో రాజకీయ పార్టీల నాయకుల్ని దళారులుగా నియమించుకొని వారి ద్వారా భారీ స్థాయిలో నగదు వసూలు కార్యక్రమం చేపట్టారు.

సిజెఎఫ్ఎస్, అసైన్‌మెంట్ భూములను పొందిన లబ్దిదారుడు, కొన్నవారిని సమావేశ పరిచిన అధికారులు ఎకరాకు ఆరు లక్షల 50వేల రూపాయలు పరిహారం వస్తుందని, భూమి లబ్దిదారునికి రెండు లక్షలు, కొన్న వ్యక్తికి రెండు లక్షలు, మధ్య దళారికి 50వేలు; మిగిలిన రెండు లక్షల రూపాయలు ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాలు వాటాలుగా పొందారు. ఈ తతంగం మొత్తం మధ్య దళారీల సాక్షిగా జరిగి పోతుంది. ఈ భూముల గుర్తింపు, పరిహారం అందజేత మొదలైన రికార్డులన్నీ మండల రెవిన్యూ కార్యాలయంలో వుండాలి. కానీ వీటికి సంబంధించిన రికార్డులన్నీ ఆర్డీఓ కార్యాలయంలో వున్నట్లు ఇక్కడి సిబ్బంది చెబుతున్నారు. రెండు నెలల క్రితం 5కోట్ల 60 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను రైతులకు అందజేశారు. ఈ చెక్కుల్ని బ్యాంకులో జమ చేసినా నగదు చెల్లించ వద్దంటూ ఆర్డీఓ వెంకటరమణారెడ్డి నుంచి బ్యాంకు అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. రైతులకు అందజేసిన ఐదున్నర కోట్ల రూపాయల నష్టపరిహారానికి సంబంధించిన అసలైన లబ్దిదారులకు బదులు వేరే వ్యక్తుల పేర్లు నమోదు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వీటి వ్యవహారమేమిటో అగమ్య గోచరంగా వుంది.

**పలు పరిశ్రమలు ఏర్పాటుకు వీలుగా ముత్తుకూరు మండలంలో సిజెఎఫ్ఎస్, అసైన్‌మెంట్ భూములు సేకరించి వాటికి పట్టాభూములకిచ్చే పరిహారం అందించారు. రెవిన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, దళారులు ఈ విషయంలో చేతివాటం ప్రదర్శించి కోట్లాదిరూపాయలు సంపాదించారు.**

రైతులకు బ్యాంకు ఖాతా ప్రారంభించడం దగ్గర నుంచి నగదు డ్రా చేసుకొనే వరకు దళారుల సహకారం తప్పనిసరిగా వుంటుంది. నగదు రావడం ఆలస్యం జరిగితే దళారులే రైతులకు అప్పులు ఇచ్చి అనంతరం వడ్డీతో సహా వసూలు చేసుకొంటున్నారు.

ప్రభుత్వం పంపిణీ చేసిన సీలింగ్ భూములకు సంబంధించి ఎటువంటి రికార్డులు లేకుండా సాగు చేసుకొంటున్న రైతులకు నష్టపరిహారం చెల్లించడం కుదరదని రెవిన్యూ అధికారులు చెప్పడంతో రైతులు దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. అప్పటివరకు సాగుచేసుకొంటున్న భూమికి రికార్డులు లేవని చెప్పి రైతులను పిలిపించి, అన్ని రికార్డులు తామే సిద్ధం చేస్తామని, నష్టపరిహారం అందిన తర్వాత ముట్టజెప్పాల్సిన నగదు, ఇతర విషయాల గూర్చి క్లాసులు పీకుతూ దళారులు బిజీగా వున్నారు. దళారుల మాటే అధికారులు

కొరవ 14వ పేజీలో



నిర్వాసితులకు తూకీమాలిష్‌గా కడుతున్న ఇళ్లు.




ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరువక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

డెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా "సమయ్" అలారం టైమ్ పీస్ అందిస్తున్నాము.

1-12-2007 నుండి 31-3-2008 మధ్య
సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

## ఎసిబి వలలో ఎఇ!

ఏ స్థాయికి పోయినా వక్రబుద్ధి మారదన్నట్లు వుంది ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి బిల్లు చెల్లింపులో లబ్దిదారుల నుంచి లంచం తీసుకొంటూ ఎసిబికి చిక్కిన కోట హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు తీరు. వర్క్ ఇన్స్‌పెక్టరుగా వున్నప్పటి నుంచి వెంకటేశ్వర్లు పక్కా ఇళ్ళ నిర్మాణాల్లో అనేక అవకతవకలకు పాల్పడ్డాడు. పర్సెంటేజీల పేరుతో నిలువునా దోచుకొని పేదోళ్ళ కడుపు కొట్టడంలో అందెవేసిన

### పాపం పండి దొరికాడు

చేయి. గతంలో కలువాయి మండలంలో హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టరుగా పనిచేస్తున్నప్పుడు సైతం దండకాల రాయుడిగా పేరు గడించాడు. లబ్దిదారుల నుంచి మామూళ్ల వసూలు చేసుకొని తిరిగి వారికే వడ్డీలకు డబ్బులు ఇచ్చేవాడంటే ఎంతటి ఘనాపాటో అర్థం చేసుకోవచ్చు. పై అధికారులను నోటికొచ్చినట్లు మాట్లాడడం, పత్రికల వారిపై దుడుకుగా ప్రవర్తించేవాడు. తాను అడిగినంత ఇవ్వని లబ్దిదారులను ముప్పతిప్పలు పెట్టేవాడు. సర్వం

కొరవ 14వ పేజీలో



రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకొంటున్న చెన్ను బాలకృష్ణారెడ్డి.

# ఆత్మకూరు రాజకీయం గరం గరం

అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా ఆత్మకూరు నియోజక వర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది. ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు నాథుడెవరో తెలియక ఆ పార్టీ శ్రేణుల్లో స్తబ్దత నెలకొని వుంది. తెలుగుదేశం పార్టీ నుంచి ఎవరి పేర్లు వినపడకపోయినా, కాంగ్రెస్‌లో మాత్రం రోజుకొకరి పేర్లు వినవస్తున్నాయి. ఆత్మకూరులో వున్న కలువాయి మండలం వెంకటగిరిలో చేరగా, కోవూరులోని

### నియోజకవర్గాల పునర్విభజనతో...

సంగం, ఉదయగిరిలోని మర్రిపాడు ఇప్పుడు ఆత్మకూరు నియోజకవర్గంలో కలిశాయి. ఇంతకు ముందే ఆత్మకూరు, అనంతసాగరం, ఎఎస్‌పేట, చేజర్లలతో కలిపి ఆరు మండలాల విస్తీర్ణం ఆత్మకూరు నియోజకవర్గంలో వుండేది. మాజీ ఎమ్మెల్యే బొమ్మిరెడ్డి సుందర రామిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పెద్ద దిక్కుగా వున్నారు. ఈ పరిస్థితుల్లో రానున్న ఎన్నికల్లో స్థానికేతరులైన ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డిలను ఇక్కడకు దిగుమతి చేసుకొనే పరిస్థితి లేదన్నది పరిశీలకుల అభిప్రాయం. స్థానికంగా కాంగ్రెస్‌కు అనాదిగా పెద్దదిక్కైన కుటుంబాలను కాదని స్థానికేతరులు ఎవరు బరిలో నిలబడినా ఇబ్బందులు తప్పేట్లు లేవు.

## కలువాయిలో ఈవ్‌టీజింగ్

రాష్ట్రవ్యాప్తంగా కళాశాలలు, హాస్టళ్ళలోని విద్యార్థులు, మహిళలపై లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో బెదిరింపులు, హత్యలు గురించి వింటూనే వున్నాం. అమ్మాయిలను ఏడిపించడం, వెకిలి చేష్టలతో వారిని ఆటపట్టించడం ఫ్యాషన్‌గా మారింది కొంతమంది యువకులకు. కలువాయిలోనూ ఇదే తరహా వేధింపులు ఇటీవల కాలంలో ఎక్కువయ్యాయి. జులాయిగా తిరిగే కొందరు బస్టాపులు, కళాశాలలు, పాఠశాలకు

### దడుచుకుంటున్న విద్యార్థినులు

వెళ్లే ప్రాంతాల్లో కాపుకాసి అమ్మాయిల వెంటపడి వేధిస్తున్నారు. కొందరు బరితెగించి కళాశాల ఆవరణలోనూ, తరగతి గదిలోనికి వెళ్లి మరీ ఏడిపిస్తుండడంతో పలువురు ఆడపిల్లలు ఆకతాయిల వేధింపులు, ద్వంద్వార్థపు మాటలను వినలేక, బయటకు చెప్పుకోలేక లోలోపల కుమిలిపోతున్నారు. ఇటీవల జడ్పీ హైస్కూలులో ఇలాంటి సంఘటనే జరిగితే స్కూలు టీచర్లు గమనించి ఆకతాయిలకు బడితపూజ చేశారు. పరీక్షల సమయం దగ్గర పడడంతో స్పెషల్ క్లాసులు,

కొరవ 14వ పేజీలో




నెల్లూరు వేదాయపాళెంలోని లిల్లి లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఐఐటి ఫౌండేషన్ పరిచయ సదస్సులో మాట్లాడుతున్న శ్రీ చైతన్య కాలేజి ప్రిన్సిపల్ బ్రహ్మయ్య, స్కూల్ కరస్పాండెంట్ ఇసి.నారాయణరెడ్డి తదితరులు.



పవన్ కళ్యాణ్ నటించిన 'జల్సా' చిత్రం ఆడియో విడుదల సందర్భంగా నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేస్తున్న అభిమానులు.

# బుచ్చిలో దొంగల పోడు

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ఇటీవల కాలంలో దొంగతనాలు జోరందుకున్నాయి. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు లంచాల సొమ్ము దిగమింగడం, మామూళ్లు, మధ్యస్థాల్లో బిజీగా వుండడంతో దొంగలు తమ పనిని తాము చల్లగా చక్కబెట్టుకొంటున్నారు. వరుస దొంగతనాలతో ప్రజలు హడలిపోతున్నారు. ఇటీవల గాంధీనగర్‌లోని ఎస్ఐ శ్రీనివాసరావు ఇంటి పక్కనే గల మోహన్‌రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో పట్టపగలు దొంగలు ప్రవేశించి 20 సవర్ల బంగారం, 20వేలు నగదు దోచుకెళ్లారంటే పోలీసులంటే దొంగలకు ఎంత చులకనో తేటతెల్ల

### ఎస్ఐ ఇంటి ప్రక్కనే చోరీ

మయ్యింది. నిత్యం రద్దీగా వుండే ప్రాంతాలు, పోలీస్ అధికారుల నివాసాల చుట్టుప్రక్కలే దొంగతనాలు జరుగుతున్నా లంచాల మత్తులో జోగుతున్నారు పోలీసులు. నాలుగు నెలల క్రితం ఎస్ఐ ఇంటికి ఎదురుగా వుండే బలరామయ్య ఇంట్లోనూ దొంగలు పడి దోచుకెళ్లారు. పెనుబల్లి దేవాలయంలో, ముంబాయి రోడ్డులోని వినాయకుని గుడిలోనూ దొంగతనాలు జరిగాయి. నైట్‌బీట్ చేయాల్సిన పోలీసులు బరస్

కొరవ 14వ పేజీలో



నెల్లూరు ఇందిరాభవన్‌లో ఏర్పాటైన లేపాక్షి హస్తకళలు, చేనేత ప్రదర్శనను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ బి.రామయ్య, ప్రక్కన మునిసిపల్ డివిజన్ మాజీ ఛైర్మన్ బాలసుధాకర్, లేపాక్షి మేనేజర్ సుబ్బారావు వున్నారు.

# రేషన్ బియ్యం రీసైక్లింగ్

బుచ్చిరెడ్డిపాళెంలోని అక్రమ వ్యాపారులు, రేషన్‌షాప్ డీలర్లు రోజురోజుకు కొత్త కొత్త ఎత్తులు వేస్తూ లక్షల రూపాయలను దోచుకొంటున్నారు. నిన్నటి వరకు మండల పరిధిలోని రేషన్‌షాపులకు వచ్చే బియ్యం, కిరోసిన్‌ను నల్లబజారుకు తరలించి సొమ్ముచేసుకొంటున్న వ్యాపారులు కొత్తగా బియ్యం రీసైక్లింగ్ వ్యాపారాన్ని ప్రారంభించారు. బుచ్చి సర్కిల్ పరిధిలో బుచ్చి, దగదర్తి, సంగం మండల పరిధిలో 100కి పైగా రేషన్‌షాపులు వున్నాయి. 400 టన్నుల బియ్యం ప్రతి నెల రేషన్ షాపులకు వస్తుంది. వీటిలో సగం లోడును కూరగాయల మార్కెట్

### బుచ్చి డీలర్ల వ్యాపారం

వీధిలోని వ్యాపారి ఒకరు రాజుపాళెం మీదుగా కావలికి తరలించేవాడు. ఇటీవల మూడు నాలుగు నెలలుగా అక్రమ బియ్యం నిల్వలు పెరిగిపోవడంతో వాటిని శాంతినగర్‌లోని రైస్ మిల్లుకు తరలించి రీ సైక్లింగ్ చేయిస్తున్నారు. ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిధిలోని అక్రమ వ్యాపారులు ఈ విషయం తెలుసుకొని అనంతసాగరం, వరికుంటపాడు, దుత్తలూరు తదితర ప్రాంతాల నుంచి భారీగా బియ్యాన్ని తెచ్చి రీసై

కొరవ 14వ పేజీలో

# బాధ్యతాయుతంగా పని చేస్తా!



కొత్త కలెక్టర్ రామ్‌గోపాల్‌ను అభినందిస్తున్న పాత కలెక్టర్ రవిచంద్ర.

నెల్లూరు జిల్లా కొత్త కలెక్టర్‌గా రామ్‌గోపాల్ 3వ తేది పాత కలెక్టర్ రవిచంద్ర నుంచి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే చైతన్య వంతమైన జిల్లా.

## కొత్త కలెక్టర్ వెల్లడి

ఇటువంటి జిల్లాకు కలెక్టర్‌గా రావడం సంతోషంగా వుంది. చరిత్ర పరంగా చూస్తే సామాజికంగానూ, రాజకీయంగానూ, ఆర్థికంగానూ, పారిశ్రామికంగా ప్రభావితం చేసిన నెల్లూరీయులు ఎంతోమంది వున్నారు. వ్యవసాయ పరంగా ఈ జిల్లా ఇప్పటికే చెప్పుకోతగ్గ ప్రగతి సాధించింది. పారిశ్రామికంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుంది. ఈ సమయంలో నేను నెల్లూరు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్నాను. ఈ బాధ్యత సక్రమంగా నిర్వహిస్తాను. పేద ప్రజానీకం కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను లక్ష్యాలు సాధించేందుకు కృషి చేస్తాను. సారా వ్యతిరేక, పొదుపు ఉద్యమాలకు పురుడుపోసిన నెల్లూరు జిల్లాకు సంబంధించిన అన్ని విషయాలు ప్రత్యక్షంగా పరిశీలించాక ఏ రంగం వైపు ఎక్కువ దృష్టి సారించాలో నిర్ణయించుకొంటానన్నారు. తాను చేసే పనులకు ప్రజల సహకారాన్ని కొత్త కలెక్టర్ కోరారు.




వివాదాలకు కేంద్ర బిందువు నెల్లూరు సెంట్రల్ జైలు.

# ఆ నలుగురు చెప్పిందే వేదం!

నెల్లూరు సెంట్రల్ జైలులో అధికారుల హవా నడవాల్సిందిపోయి జీవిత ఖైదు శిక్షననుభవిస్తున్న నలుగురు ఖైదీలు చెప్పిందే వేదమవడం చర్చనీయాంశమయ్యింది. ఆ నలుగురు చెప్పినట్లే జైలులోని వందల మంది ఖైదీలు వినాలి. లేకుంటే కొత్త కష్టాలు కొని తెచ్చుకోవాలి. చివరికి జైలులో గార్డులకు కూడా ఆ నలుగురంటే భయం. జీవితకాల శిక్షపడిన వెంకటేశ్వర ప్రసాద్, రంగయ్యానాయుడు, వెంకటరావు ఇంతకు మునుపు రాజమండ్రి జైలులో శిక్ష అనుభవిస్తూ నెల్లూరు జైలుకు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. నెల్లూరు

### నెల్లూరు సెంట్రల్ జైలులో జీవిత కాల శిక్షపడిన ఖైదీల హవా

జైలు సూపరింటెండెంట్ ప్రసాద్‌రావు రాజమండ్రిలో పనిచేసే సమయంలో ఈ ముగ్గురితో పరిచయం. నెల్లూరీయుడు ఊటుకూరు లక్ష్మయ్యకు వున్న ఎమ్మెల్యే రెకమండేషన్‌ను ప్రసాద్‌రావు బాగా అర్థం చేసుకొన్నారు. ఈ నలుగురిని తన ఇన్ఫార్మర్లుగా నియమించుకొని పూర్తి స్వేచ్ఛ నివ్వడంతో ఖైదీలపై వీరు దాష్టీకం ప్రదర్శిస్తున్నారు. జైలులో ఏ కార్యక్రమం పెట్టకుండానే పెట్టినట్లు ఖైదీల చేత ఈ నలుగురు బెదిరించి సంతకాలు పెట్టించి ఇస్తుండడంతో పెద్ద అధికారికి బాగా మిగులుతుంది. పెద్ద

తరువ 14వ పేజీలో

# రైల్వే గేట్‌మెన్ల క్యాబిన్లు ఆధునీకరణ



రైల్వే మంత్రి లాలూప్రసాద్ యాదవ్ ప్రవేశపెట్టిన సంస్కరణల మూలంగా భారత రైల్వే శాఖ లాభాల బాటలో నడుస్తోంది. ఇటీవల లాలూ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ రైల్వే పోర్టు

### నెల్లూరులోనూ లాలూ మార్కు మార్పులు

ల్లకు, ప్రయాణీకులకు పలు వరాలు ప్రకటించారు. దీనిలో భాగంగానే రైల్వేగేట్ల తీయడం, మూయడం ఆధునీకరించారు. దీంతో నెల్లూరు నగరంలోని అన్ని రైల్వే గేట్ల వద్దవుండే గార్డు రూములు కొత్త శోభను సంతరించుకొంటున్నాయి. గతంలో రైల్వేగేటు పక్కనే పాత గదులనే సిగ్నలింగ్ వ్యవస్థకు, గేట్‌మెన్‌లకు ఒక గదిని కేటాయించి వుండేవారు. జిల్లా వ్యాప్తంగా శిథిలమైన, పాడువడిపోయిన వీటి స్థానంలో కొత్తగా రూములను నిర్మించడం జరిగింది. రైల్వే గేట్ల వద్ద వుండే రూములను మార్చి ఎత్తుగా పిల్లర్లు వేసి, ప్లైవుడ్, ఐరన్ షీట్స్, స్టీలు ఉపయోగించి కొత్తగా గేట్‌మెన్ రూములను ఏర్పాటు చేస్తుండడంతో నూతన శోభను సంతరించుకొన్నాయి. వీటితో పాటు పాత రైల్వేగేట్ల స్థానంలో పెద్ద రైల్వే గేట్లను కొత్తగా సిద్ధం చేస్తున్నారు.

# ట్రంకురోడ్డు పనుల్లో జాప్యం!

మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లా అధికారులంతా తిరిగే నెల్లూరు ట్రంకురోడ్డు నిర్మాణ పనుల్లో ఉదాసీనత కొట్టొచ్చినట్లు కనపడుతుంది. నగరంలోని బోసుబొమ్మ నుంచి మద్రాసు బస్టాండ్ వరకు రోడ్డు అభివృద్ధి పనులకు గత ఏడాది మే నెలలో కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి శంఖుస్థాపన చేశారు. 69.70 లక్షలను ప్రభుత్వం



శిలాఫలకం వేసి సంవత్సరం.

ఈ పనులకు మంజూరు చేసింది. రోడ్లు, భవనాల శాఖ అధికారులు ఒంగోలుకు చెందిన కాంట్రాక్టర్‌కు ఈ పనులు అప్పగించారు. ఐదు నెలల క్రితం ఈ కాంట్రాక్టర్ మద్రాస్ బస్టాండ్ నుంచి వీఆర్‌సి వరకు రోడ్డు వేసి వదిలేశారు. వీఆర్‌సి సెంటర్ నుంచి బోసుబొమ్మ వరకు రోడ్డు విస్తరించాల్సిన విషయాన్ని మర్చిపోయాడు. నగరంలో

తరువ 14వ పేజీలో

# బఠాణీలు అమ్మిన బిజెవైఎం!



ఆటో దగ్గర తినుబండారాలు విక్రయిస్తున్న బిజెవైఎం కార్యకర్త.

పల్లీలు... బఠాణీలు.... టైంపాస్ ఉప్పుశనగలూ... అంటూ బస్టాండ్లు; రైల్వేస్టేషన్‌లలో వాటిని అమ్మే చిరు వ్యాపారులు మనకు నిత్యం దర్శనమిస్తుంటారు. మార్చి 1వ తేదీ మాత్రం భారతీయ జనతా యువ మోర్చా కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో యువతకు మొండిచేయి చూపించిన యుపిఎ ప్రభుత్వ తీరును నిరసిస్తూ హాకర్ల అవతారం ఎత్తారు. బొరుగులు, బఠాణీలు, శనక్కాయలు, ఉప్పుశనగలు ప్యాకెట్లను పట్టుకొని వీఆర్‌సి సెంటర్, ముత్తుకూరు బస్టాండ్ దగ్గర ప్రయాణీకుల వద్దకు వెళ్లి వేడి వేడి శనక్కాయ లమ్మా.. కరకరలాడే బొరుగులు.... టైంపాస్ బఠాణీలు అంటూ విక్రయించారు. ఈ సందర్భంగా బిజెవైఎం నాయకుడు ముక్కు రాధాకృష్ణ మాట్లాడుతూ దేశ జనాభాలో 70 శాతం వున్న యువతను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. 27 శాతం మంది వున్న వారికి రుణాలను మాఫీ చేయడం ఏమిటి? 2004 ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు పెద్ద పీట వేస్తామని, వారికి సరైన ప్రోత్సాహం ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ,

### బడ్జెట్‌లో యువతి సంక్షేమం ఆలోచించని వైనాన్ని నిరసిస్తూ...

గద్దెనెక్కిన తర్వాత యువతను విస్మరించింది. దీనిని నిరసిస్తూ యువత ఇక పల్లీలు, బఠాణీలు అమ్ముకోవడమే మార్గమని ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినా, జనం మాత్రం ప్యాంటు, షర్టు, ఖద్దరు బట్టలు ధరించిన యువకులు ఎందబ్బా ఇవి అమ్ముకోవడం అని ఆశ్చర్యపోయారు.


7 మార్చి, 2008

# గిరిజన సంక్షేమ శాఖలో కలెక్షన్ కింగ్!

జిల్లా గిరిజన సంక్షేమ శాఖలోని హాస్టళ్లలో సిబ్బందిని నియమించకుండానే నిధుల స్వాహా పర్వం జరుగుతోంది. గిరిజన సంక్షేమ శాఖాధికారి వరప్రసాద్, హాస్టల్ వార్డెన్లు కుమ్మక్కై ప్రభుత్వ నిధులను వాటాలుగా పంచుకుంటున్నారు.

ఒక ప్రక్క జిల్లా కలెక్టర్ హాస్టళ్ల నిర్వహణ పట్ల దృష్టి సారించి అవినీతి, అక్రమాలకు పాల్పడిన వార్డెన్లపై సస్పెన్షన్ వేటు వేస్తుండగా మరోప్రక్క గిరిజన సంక్షేమ శాఖలో అవినీతి, అక్రమాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది.

హాస్టళ్ల పనితీరుపై దృష్టి సారించి వార్డెన్ల అవినీతికి బ్రేక్ వేయాల్సిన గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రత్యక్షంగా వార్డెన్ల నుంచి ప్రతి నెల మామూళ్లు స్వీకరించడంతో వార్డెన్ల అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండా పోతూంది. అవినీతి, అక్రమాలకు పాల్పడిన వార్డెన్లకు చార్జి మెమోలు జారీ చేయడం; అవసరమైతే జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపడం ఈ అధికారి బాధ్యత.

ఇటీవల జిల్లా కలెక్టర్ రవిచంద్ర 12 మంది హాస్టల్ వార్డెన్లను సస్పెండ్ చేయడం జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. సస్పెండ్‌కు గురైన వార్డెన్లందరు సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన వారు కావడం విశేషం.

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టళ్లలో అవినీతి, అక్రమాలు జరగడం లేదనుకుంటే పొరపాటే. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల వార్డెన్లకంటే గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసే వార్డెన్లు బాగా దిగమింగుతున్నారు.

కుల్లూరు గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్‌గా వుండి ప్రస్తుతం సర్వేపల్లి వార్డెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ సస్పెండ్ కాబడిన శివయ్య సుమారు లక్ష రూపాయల వరకు స్వాహా చేశాడు.




నెల్లూరు గిరిజన సంక్షేమాధికారి కార్యాలయం.

ఈ విషయం ఆ శాఖ అధికారులకు కూడా తెలుసు. స్వాహా చేసిన సొమ్ములో 25 వేలు తిరిగి చెల్లించగా మిగిలిన సొమ్మును ఉన్నతాధికారి తీసుకొన్నట్లు ఆ శాఖలో ప్రచారం జరుగుతున్నది.

సర్వేపల్లి హాస్టల్ వార్డెన్‌గా వుండి ప్రస్తుతం గూడూరు పట్టణంలో విధులు నిర్వహిస్తున్న రమణయ్యపై సర్వేపల్లిలో వున్న కాలంలో 20 బస్తాల బియ్యం మాయం చేసినట్లు ఆరోపణలు వున్నాయి.

ఇలా చెప్పుకుపోతే వార్డెన్ల జాబితాలో చాంతాడంత వుంది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వార్డెన్లు ఎక్కడ పోస్టింగ్ కావాలన్నా వేసేయడం విశేషం.

గిరిజన సంక్షేమ శాఖాధికారిగా రెండేళ్ల క్రితం బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్ తన కార్యాలయాన్నే అవినీతి అడ్డాగా మార్చేశాడు. స్కాలర్‌షిప్పులు, హాస్టల్ సిబ్బంది జీతభత్యాలు, ఇతర అలవెన్సులు అన్నీ కూడా ఈయన కనుసన్నలలో మంజూరు కావాల్సిందే.

కొండాయపాళెం గేటు సమీపంలో వున్న ఈ శాఖ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగుల ద్వారా అన్ని లావాదేవీలు జరిపిస్తుంటాడు.

హాస్టల్స్‌లో ప్రభుత్వం నియమించిన సిబ్బంది కాకుండా సిబ్బంది కొరతవున్న హాస్టల్స్‌లో ఎన్.ఎం.ఆర్‌లను నియమించుకొనే అధికారం వార్డెన్లకు ప్రభుత్వం కల్పించింది. ఇది సిబ్బంది తక్కువ వున్న చోట అమలు చేయాలి. దీనికి ప్రభుత్వం ప్రతిసంవత్సరం 10వేల రూపాయలు హాస్టల్స్‌కు విడుదల చేస్తుంది. ఇది గ్రహించిన గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఈ వ్యవహారాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నాడు. ఎన్.ఎం.ఆర్ సిబ్బందిని నియమించకుండానే నియమించినట్లుగా వార్డెన్ల ద్వారా బిల్లులు తయారు చేయించి 10వేల రూపాయలలో చెరి సగం వాటాలుగా పంచుకుంటున్నారు.

జిల్లా కలెక్టర్‌కు తప్పుడు నివేదికలు పంపుతూ ప్రక్కదారి పట్టిస్తుం

కొరవ 14వ పేజీలో

**సినిమా సమీక్ష**

అల్లూరు రహీం

# మంగతాయారు టిఫిన్ సెంటర్‌ను చూడలేం!

ఐటెంగర్ల్‌గా తెలుగు సినిమాల్లో నిలదొక్కుకున్న ముమైత్‌ఖాన్‌ను ఎవడైతే నాకేంటి, ఆపరేషన్ దుర్యోధన చిత్రాలు క్యారక్టర్ నటిని చేశాయి. మైసమ్మ ఐపిఎస్‌తో హీరోయిన్ అయిన ఆమె చిత్రాలకు మంచి ఓపెనింగ్స్ వుండడంతో లిఖిత్ ఆర్ట్స్ బ్యానర్‌పై పైడిబాబు, చందన రమేష్‌లు కలసి మంగతాయారు టిఫిన్ సెంటర్ చిత్రాన్ని తీశారు. కబడ్డీ కబడ్డీ ఫేం వెంకీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతోపాటు కథ, స్క్రీన్‌ప్లే కూడా వ్రాశాడు. ఈ చిత్రంలో కథలేదు కాకరకాయ లేదు. ముమైత్ ఖాన్, ఆమె అందాల ప్రదర్శన చుట్టూనే కథ తిరుగుతుంటుంది. సన్నివేశాలు, వాటి అనుగుణంగా వచ్చే మాటలు, పాటల్లో ద్వందార్థాలు, బూతు మస్తుగా వుంది. వేగేశ్న సతీష్ వ్రాసిన మాటలు మరీ ఘోరంగా వున్నాయి. హీరోయిన్‌ను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ నీ దగ్గర వున్న వాటిలో వేడివేడివి ఇవ్వు మరో రెండు పాత్రలు అరే ఎంత మంది పడుకొంటారా? పంచె కింద 50ఏళ్ల వద్బాక మంచంపైన ధ్యాస ఎందుకు... వంటివి అసహ్యంగా వున్నాయి. ఈస్థాయి డైలాగులు మోతాదుకు మించి ఈ చిత్రంలో చాలానే వున్నాయి. సాహితి, శ్యామ్ వ్రాసిన పాటలు బోడిబాయి లక్ష్మది.... గాజులబ్బయ్యలో అన్నీ అంగాంగ వర్ణనల చరణాలే వినిపిస్తాయి. కొత్త కోణంలో ద్రౌపదీ వస్త్రాపహరణం నాటక ప్రదర్శన ముమైత్ అందాల



'మంగతాయారు టిఫిన్ సెంటర్' చిత్రంలో ముమైత్‌ఖాన్.

ప్రదర్శన కోసం పెట్టిందే; పాత చిత్రాలు మరో చరిత్ర, సీతాకోకచిలుకల్లో హిట్ సాంగ్స్ మంగతాయారు కోసం చొంగ కార్చేవారితో సెటప్‌చేసి ఆ పాటల పరువు తీశాడు దర్శకుడు. పైటా, పావడాకు తోడు కొన్ని చోట్ల అతకని మేకప్‌తో ముమైత్‌ఖాన్ గబ్బుగబ్బుగా కనపడిందీ చిత్రంలో. ఆమె చేత పది నుంచి పదిహేను గెటప్పులుదాకా వేయించిన దర్శకుడు నటనా పరంగా కాకుండా అందాల ప్రదర్శనకే వీటిని వాడుకో చూడడం కాసుల కోసం ఆరాటమనక తప్పదు. గోదావరి నది అందాలతో పాటు కడియం లాంటి పచ్చని పల్లెటూర్ల అందాలను కెమెరామెన్ ప్రసాద్ బాబు ఈ చిత్రంలో చక్కగా చూపాడు. కుటుంబ సమేతంగా వెళ్తే లెంపలేసుకొంటూ మధ్యలో లేచి రావాల్సిన చిత్రం మంగతాయారు టిఫిన్ సెంటర్.

ఇక చిత్ర కథలోనికి వెళ్తే పట్నం నుంచి పేరవరం గ్రామానికి వచ్చి టిఫిన్ సెంటర్ ప్రారంభిస్తుంది మంగతాయారు (ముమైత్‌ఖాన్). ఆమె పొందుకోసం గ్రామసర్పంచ్ భానుమూర్తి(జీవా), ఫొటోగ్రాఫర్ బోసుబాబు(భరత్), శ్రీను(సునీల్ శెట్టి), పులిరాజు(లక్ష్మీపతి), డాక్టర్ బొంగు ప్రసాద్(సూర్య), టైలర్ (పృధ్వీరాజ్) చొంగ కారుస్తూ తిరుగుతుంటారు. ఆమెతో తమను రకరకాలుగా ఊహించుకొంటుంటారు. ఇంతలో మంగతాయారుకు పట్నంలో తన స్నేహితుడు భద్ర(షఫీ) పల్లెటూరుకు వస్తాడు. మంగతాయారుకు గ్రామంలో వున్న ఇమేజ్‌ను క్యాష్ చేసుకొని తిరిగి పట్నం చెక్కేస్తాడు. వాస్తవానికి మంగతాయారు పల్లెటూరుకు రావడానికి ఒక కారణముంటుంది. పట్నంలో పర్సులు దొంగిలిస్తుండే మంగతాయారు ఓసారి పేరవరం గ్రామవాసి రంగారావు(రంగనాథ్) బ్యాగ్‌లోని రెండు లక్షలు కొట్టుకపోతుంది. దీన్ని తట్టుకోలేకపోయిన రంగారావు విషం త్రాగి చనిపోవడాన్ని చూసిన మంగతాయారులో పరివర్తన వచ్చి పల్లెటూరికి వస్తుంది. రంగారావు కుటుంబాన్ని ఆదుకోను టిఫిన్ సెంటర్ పెడుతుంది. చివరికి ఆయన ముగ్గురు కుమార్తెలకు పెళ్లి చేయడంతోపాటు

కొరవ 14వ పేజీలో



# ఇది గ్లామర్!

మంత్ర చిత్రంతో అశేష ఆంధ్రులను సంభ్రమాశ్చర్యాల్లో ముంచిన ఛార్మి దగ్గర ఎక్స్‌పోజింగ్ అని ప్రస్తావిస్తే విపరీతమైన కోపాన్ని ప్రదర్శిస్తుంది. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ ఎక్స్‌పోజింగ్ అంటే ఏమిటి? ఆ పదం అంటేనే నాకు నచ్చదు. దానికి బదులుగా గ్లామర్ అనండి బావుంటుంది. గ్లామర్‌కు, అందాలు ఆరబోయడానికి చాలా తేడా వుంది. అలా వళ్లంతా కనిపించేలా నటించమంటే ససేమిరా నేను ఒప్పుకోను. చీరకట్టులో కూడా అందంగా కనిపించవచ్చు. కళ్లలో, నవ్వులో గ్లామ ర్‌ని చూపించవచ్చు. శరీర ప్రదర్శన కన్నా, నటనలో గ్లామర్‌ని చూపించడమే తనకిష్టమంటుంది.





# ముద్దు ముచ్చట లేదు!

రాజ్‌కపూర్ కుటుంబం నుంచి వచ్చిన కరీనాకపూర్ హీరోయిన్‌గా నటించిన 'జబ్ వుయ్ మెట్' చిత్రం విజయవంతం కావడంతో ఆమె పారితోషికం పెంచడంతోపాటు బాయ్ ఫ్రెండ్స్‌ను మార్చేసింది. గతంలో తన కన్నా చిన్నవాడైన షాహిద్ కపూర్‌తో తిరుగుతూ కనిపించే కరీనా, ప్రస్తుతం సైఫ్ అలీఖాన్‌తో జత కట్టింది. తన కొత్త ప్రియుని గూర్చి పలు కబుర్లు చెబుతుంది. సైఫ్ కొంచెం ఆవేశపరుడు. ఏదైనా ఒక నిర్ణయం తీసుకొంటే దానికే కట్టుబడి వుంటాడు. నన్ను బాగా ప్రేమిస్తాడు. నాకు కూడా సైఫ్‌లా కొంచెం ఆవేశం ఎక్కువ. వాగుడు కాయను. మీరంతా ఊహిస్తున్నట్లు మా ఇద్దరి మధ్య అంత రొమాంటిక్ సంఘటనలు ఇప్పటిదాకా ఏమీ జరుగలేదు. అంత తీరిక మాకు లేదు. షూటింగ్స్‌లో ఏదో కొన్ని రోజులు కలిసి తిరిగినదాన్ని వలువలు చిలువలు చేసి చెప్పుకొంటున్నారని కరీనా వివరించింది.

# పెళ్లిప్పుడు కాదు!

సాహసవీరుడు-సాగరకన్య చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు బాగా తెలిసిన హీరోయిన్ శిల్పాశెట్టి. బాలీవుడ్‌లో అవకాశాలు లేని సమయంలో ఐరోపా దేశాలకు వెళ్లి తన స్టేజ్‌షోలతో సెలబ్రిటీ అయ్యింది. ప్రస్తుతం సన్నిడియోల్ తీస్తున్న 'దిమేన్' చిత్రంలో నటిస్తున్న శిల్పా షూటింగ్ గ్యాప్‌లో మాట్లాడింది. నాకు సినిమాల్లో డిమాండ్ తగ్గలేదు. నేను కొనసాగిస్తున్నది సెకండ్ ఇన్నింగ్స్ కాదు. పారితోషికం పెంచానంటున్నారు. అందరూ పెంచినప్పుడు నేనెందుకు తగ్గించాలి? నేను రాజుకుందన్‌తో డేటింగ్‌కు ఒప్పుకొన్నట్లు బ్రిటిష్ పత్రికలు ప్రచురించిన వార్తల్లో వాస్తవం లేదు. నాకు పెళ్లి కుదిరినప్పుడు అందరికీ చెప్పి శుభలేఖలు అందించి మరీ పెళ్లి చేసుకొంటానంటుంది శిల్ప. ఎన్ని అవార్డులు పొందినా మిస్ బాలీవుడ్‌గా తనకు దక్కిన గౌరవం మర్చిపోలేనంటుంది. యూరప్ పర్యటన సందర్భంగా రెండు నెలలు సినిమాలకు దూరంగా వుండాల్సి రావడం తనను బాధ పెట్టిందంది.

# సినిమాలు రెండు రకాలు

నటి నందితాదాస్ తెలుగమ్మాయి కాదు. తెలుగులో ఆమె డజన్ల కొద్దీ సినిమాలు చేయలేదు. కేవలం ఒకే ఒక్క చిత్రంలో నటించింది. ఆ సినిమా ఎప్పుడు వచ్చిందో జనానికీ తెలీదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం 2006 సంవత్సరానికి ప్రకటించిన నంది అవార్డుల్లో ఉత్తమ నటిగా అవార్డు పొందింది. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మాటలు కలిపాను. మీరెప్పుడూ ఆర్ట్ సినిమాల్లో నటిస్తారేంటి అంటే... ముందు ఆర్ట్ సినిమా... కమర్షియల్ సినిమా అనే గీతను చెరిపేయండి. వున్నవి రెండే సినిమాలు. ఒకటి మంచి సినిమా... రెండోది చెత్త సినిమా. చిన్న చిన్న గౌన్లు వేసుకొని వెనుక 40 మంది డాన్సర్లతో చిందులు వేయడమే కమర్షియల్ హీరోయిన్‌కుండే లక్షణమైతే నాకు అలాంటివి చేత కావు. సామాజిక స్పృహ వుండే కథా చిత్రాల్లోనే ఎప్పటికీ నటిస్తానంటుంది 'నంది'తాదాస్! నటించడాన్ని తానెప్పుడూ ఓ వృత్తిగా అనుకోలేదని, జీవనానికి సరిపడా ఆధారాన్ని చూపించేదయితే ప్రవృత్తి ఇతరుల జీవితాల్లో వికాసం నింపాలంది. ఈ విషయం బహిరంగంగా చెప్పడం మామూలు విషయమేమీ కాదు.





# చెప్పినట్లు వింటా!

గుజరాతీ భామ నమిత ముందు తెలుగు చిత్రాల్లో నటించినా అవి విజయవంతం కాకపోవడంతో తమిళంలో స్థిరపడి పోయింది. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఆమె పిచ్చాపాటీగా మాట్లాడింది. అపరిమితంగా ఎక్స్‌పోజ్ చేస్తున్నట్టుండే అంతే; కథకు అవసరమైనప్పుడు అందులో తప్పు లేదు. నా పాత్ర ప్రేక్షకుడికి ఎలా కనిపించాలో దర్శకుడికి తెలుసు. అతను చెప్పింది చేయడం వరకే నా పని. అనవసరంగా మారాం చేయడం వంటివి తాను చేయనంది. ఎక్స్‌పోజింగ్ చిత్రాలు తెచ్చిపెడుతుందనే నమ్మకమైతే నాకు లేదు. సినిమా విజయవంతం కావడానికి అన్నింటికన్నా ముఖ్యమైనది కథ. హీరో కొత్తా... పాతా.. అనేది నేను చూడను. కథ ఎలా వుంది, నా పాత్ర ఎంత వరకు జనాలకు చేరువవుతుందన్నదే తాను చూస్తానని స్పష్టం చేసింది నమిత.



# ఎక్కడుండాలో...

అటు బాలీవుడ్‌లోనూ, ఇటు టాలీవుడ్‌లోనూ బిజీగా వున్న భూమికను రెండు పడవల మీద ప్రయాణం ఇబ్బందిగా లేదా? ఎక్కడ స్థిరపడతారని అడిగాను. దీనికి సమాధానంగా నేను పక్షిలాంటిదాన్ని. అందులోనూ సైనిక కుటుంబం నుంచి వచ్చిన పిల్లను. సైనికులు ఒక చోట స్థిరంగా వుండనట్లే... నేను కూడా అటూ, ఇటూ తిరుగుతున్నాను. హిందీ, తెలుగులోనూ మంచి అవకాశాలు వస్తున్నాయి. కాబట్టి అక్కడా ఇక్కడా ఉండక తప్పడం లేదు. భవిష్యత్తులో ఎక్కడ స్థిరపడాలో ఇంకా నిర్ణయించుకోలేదు. ఇటీవల నేను చేసిన 'అనసూయ' చిత్రం విజయవంతమవడంతో తెలుగులో మరిన్ని ఆఫర్లు వస్తున్నాయంది భూమిక.

# పేదలపాలిట సంజీవని జయభారత్ హాస్పిటల్!

తొలిఅడుగే ఎప్పుడూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అవుతుంది. నలుగురు కూడుకుంటేనే ఎంతటి కార్యమైనా సాధ్యమవుతుంది. దీనిని అక్షరాలా నిరూపించి జిల్లా వ్యాప్తంగా పేద ప్రజానీకానికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని వారికి అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలను అందిస్తున్నది నెల్లూరులోని జయభారత్ హాస్పిటల్. ఈ పేరు వింటేనే జేబులో డబ్బులు వున్నా, లేకపోయినా వైద్యం చేయించు కోవడానికి ఇతర ఆస్పత్రులకు వెళ్లాలంటే ఇబ్బంది పడేవారు ఎలాంటి తడబాటు లేకుండా తమదిగా భావించి వెళ్లే హాస్పిటల్ జయభారత్ హాస్పిటల్ అని చెప్పొచ్చు. వైద్య ఖర్చులు తలకు మించిన భారం అయిన ఈ రోజుల్లో కార్పొరేట్ ఆస్పత్రులతో సమానంగా వైద్య పరికరాలు వుండి, సేవాభావం కల్గిన డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందితో అందుబాటులో వైద్యాన్ని అందిస్తోంది జయభారత్ హాస్పిటల్. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా పలు సంవత్సరాలపాటు జిల్లాలో పనిచేసి, పలు సేవాకార్యక్రమాలను చేపట్టిన దివంగత సోమేపల్లి సోమయ్య తలపుతో మారంరెడ్డి రాఘవరెడ్డి, పొన్నలూరు వీరరాఘవరెడ్డి, పొన్నలూరు సీతారామిరెడ్డి, వై.నరసయ్య, వై.జె.ప్రభాకర్‌రెడ్డి, సంగమేశ్వర శాస్త్రిలు రూపకల్పన చేసి సింహపురి వైద్య సేవాసమితి పేరుతో ఈ సేవా సంస్థను 1982 విజయదశమి రోజున ఏర్పాటు చేశారు. సమితి చేపట్టిన మొదటి పనిగా జయభారత్ హాస్పిటల్ ప్రారంభమైంది. పూరిపాకలో వైద్యసేవలు అందిస్తున్న హాస్పిటల్ అనంతరం పలువురు దాతలు, సేవాతత్పరుల సహాయ సహకారాలతో అంచెలంచెలుగా ఎదిగి భవంతిగా రూపుదాల్చింది. ప్రారంభంలో పది పడకలు, చిన్న ఆపరేషన్ థియేటర్ మాత్రమే వుండేవి. ఒక్కొక్కటిగా ల్యాబ్, మందుల షాపు ఏర్పాటైంది. 1984లో శ్రీకాళహస్తి శ్రీశ్రీశ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామి భవనానికి భూమి పూజ చేశారు.



> **1982లో సింహపురి వైద్య సమితి ఓ పూరిపాకలో ప్రారంభించిన జయభారత్ హాస్పిటల్ నేడు నాలుగంతస్తుల సువిశాల వైద్యశాలగా విస్తరించింది. నామ మాత్రమైన ఫీజులతో ఈ హాస్పిటల్‌లో చేసే వైద్యం సామాన్య, మధ్య తరగతీయులకు ఊరటనిస్తుంది.**

అప్పటి నుంచి దినదిన ప్రవర్ధమానమై పేదప్రజల హాస్పిటల్‌గా పేరుగాంచి ఎందరో అభాగ్యులకు, బడుగు, బలహీనులకు వైద్య సేవలు అందించడం జయభారత్ సేవా నిరతికి నిదర్శనం. అత్యవసర కేసులకు, ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి రక్తాన్ని అందించేందుకుగాను సంఘ కార్యకర్తలు, ట్రస్టు సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేవారు. కాలక్రమేణా పలువురు దాతల సహకారంతో ఒక అంతస్తు నుంచి నాలుగు అంతస్తుల భవనంగా హాస్పిటల్ ఎదిగింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా వున్నపుడు ఎం.వెంకయ్యనాయుడు కేంద్ర ప్రభుత్వ సహాయంతో గిరిజనుల కోసం 10 పడకల వైద్యశాలను 2003లో ఏర్పాటు చేయించారు. జిల్లా వ్యాప్తంగా వున్న గిరిజనులను గుర్తించి, వారికి ట్రస్టు సభ్యులు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్డు కల్గిన గిరిజనులకు ఉచితంగా అన్నిరకాల వైద్య సేవలతోపాటు, భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నారు.



రెండు రూపాయలతో ప్రారంభమైన వైద్య చికిత్స ఫీజును ఇప్పుడు ఐదు రూపాయలుగా తీసుకొంటున్నారు. ఇంత తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందించే హాస్పిటల్లలో జయభారత్ ఒకటి. ప్రతిరోజూ నెల్లూరు

తరువాయి 14వ పేజీలో



# ఇది ఎన్నికల బడ్జెట్!

అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ మధ్యంతర ఎన్నికలపై ఊహాగానాలు చెలరేగుతున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుంచి, లాలూ ప్రసాద్ యాదవ్ ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్, కేంద్ర ఆర్థిక మంత్రి, డ్రీమ్ బడ్జెట్‌గా పిలువబడే చిదంబరం ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్‌లలో దేనిని పరిశీలించినా ఎన్నికల బడ్జెట్‌లగానే కనిపిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించడానికి, పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలను తమవైపు తిప్పుకొనేందుకు తయారు చేసిన బడ్జెట్‌లగానే వున్నాయి. గడాంకాలతో అందరినీ మాయచేసే చిదంబరం తీవు సంవత్సరంలో చివరిరోజు పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశానికి వెన్నెముకైన రైతులపై వరాల జల్లులు కురిపించింది. రైతు రుణాల మాఫీ, ఆదాయ పన్ను పరిమితి పెంపు చేస్తూ చిదంబరం తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాల ప్రజలలో ఆనందాన్ని నింపిందనే చెప్పాలి. గతంలో ఎన్నడూలేని విధంగా 60వేల కోట్ల రూపాయల రైతు రుణాలను మాఫీ చేయడంతో రైతుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఇక వేతన జీవులకు చిదంబరం బడ్జెట్ ఊరటనిచ్చింది. లక్షావది వేల రూపాయలుగా వున్న ఆదాయ పన్ను పరిమితిని ఒకటిన్నర లక్షకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం హర్షామోదం పొందింది. ఉపాధిహామీ పథకాన్ని అన్ని జిల్లాలకు విస్తరిస్తూ తీసుకొన్న నిర్ణయం వల్ల పని లేకుండా కూలీ కనిపించడు. దీనిమూలంగా గ్రామాల్లో మరింత ద్రవ్య వినిమయం పెరిగి ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తాయని ఆర్థికనిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మొత్తం బడ్జెట్‌ను పరిశీలించినట్లయితే పేద, దిగువ, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే చర్యలు కనపడడం లేదు. ఇక రైతు రుణాల మాఫీ వల్ల చిన్నకారు రైతులకు పెద్దగా ప్రయోజనం వుండే పరిస్థితి కన్పించడం లేదు. చిన్నకారు రైతులకు రుణాలను బ్యాంకులు పెద్దగా ఇవ్వవు. వీరు ఎక్కువగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల మీదే ఆధారపడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో రుణాల మాఫీ ఎంతవరకు ప్రయోజనం అవుతుందోనని మేధావులు పెదవి విరుస్తున్నారు. గతంలో దేవీలాల్ ఉప ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 10వేల లోపు రుణాలను రద్దుచేసిన విషయం తెలిసిందే. ఏది ఏమైనా జిల్లాలోనూ 4లక్షల మంది రైతులు ఈ నిర్ణయం మూలంగా లబ్ధిపొందనున్నారు. 1150కోట్ల రూపాయల రుణాలు మాఫీ కాబోతున్నాయి. ధూమపాన ప్రియులకు మాత్రం ఈ బడ్జెట్ చేదుగానే వుంటుంది. నాన్ ఫిల్టర్ సిగరెట్లపై సుంకాన్ని పెంచారు. జనం విపరీతంగా వాడుతున్న సెల్ ఫోన్ల ధరలు పెరగనున్నాయి. చిన్న కార్లు, స్కూటర్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్‌పై వివిధ వ్యాపార, రాజకీయ వర్గాల అభిప్రాయాలు దిగువనిస్తున్నాం. చదవండి.



పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి చిదంబరం.

## ధరలు తగ్గవు!

కేంద్ర బడ్జెట్ వల్ల ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గే అవకాశం లేదు. పన్ను విధానాన్ని సవరించినపుడే అది సాధ్యమవుతుంది. సింగపూర్, చైనా తదితర దేశాలలో ఎగుమతులను పెంచి పన్నులు తగ్గించడం వల్ల ఆదా



యం పెరిగింది. ఎగుమతులు పెరిగాయి. అలాంటి విధానం మనదేశంలోనూ ప్రవేశపెడితే బాగుంటుంది. రైతుల రుణాల మాఫీ, విద్యారంగానికి తగిన ప్రాధాన్యం రాష్ట్రానికి ఇవ్వడం శుభ పరిణామం. ఇక డీజిల్, పెట్రోలు ధరలు పెరిగినందువల్ల ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు పెరిగే అవకాశం వుంది.

**ఎస్. నరసింహారెడ్డి,** అధ్యక్షుడు, ఎలక్ట్రానిక్ డీలర్స్ అసోసియేషన్.

## రైతుల మధ్య వివక్షా?



ఆర్థికమంత్రి చిదంబరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతుల మధ్య వివక్ష చూపించారు. రైతులందరి రుణాలు మాఫీ చేయకుండా కేవలం సన్నకారు, చిన్నకారు రైతులకు మాత్రమే రుణాలు మాఫీ చేయడం సరైన పద్ధతి కాదు. అది కూడా ఒక హెక్టారు నుంచి రెండు హెక్టార్లు ఉన్న వారికే ఇది వర్తిస్తుంది. రైతులందరి రుణాలు మాఫీ చేసి వుంటే పరిస్థితి మెరుగ్గా వుండేది. 60వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం తెలుగుదేశం, యుఎన్‌పిఏల కృషి ఫలితమే. బడ్జెట్‌లో క్రాప్ ఇన్సూరెన్స్ గురించి, పంటల మద్దతు ధర విషయం మాట్లాడక పోవడం దారుణం. కీలక రంగాలైన విద్య, వైద్య, సంక్షేమ రంగాలకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు తక్కువే.

**సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు.

## హర్షదాయకం!

రైతుల రుణాలను పెద్ద ఎత్తున మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం. ఆర్థికంగా చితికిపోయిన రైతాంగానికి ఇది ఊరట నిచ్చే అంశం. ఆదాయపన్ను పరిమితిని పెంచడం ఆనందించ తగిందే. ఉద్యోగ, వ్యాపార వర్గాలకు ఇది ఎంతో ఉప



యోగకరం. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతోపాటు దొంగ లెక్కలకు అవకాశం వుండదు. కేంద్ర బడ్జెట్‌లో మరో చెప్పుకోదగ్గ అంశం ఉపాధిహామీ పథకాన్ని అన్ని జిల్లాలకు విస్తరించడం. మందులపై సుంకాన్ని తగ్గించడం వల్ల ఔషధ పరిశ్రమలకు మంచి ఊపునిచ్చినట్లయింది.

**ఆకుల వెంకటేశ్వర్లు,** రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్


# చతుర్ధ వర్ధంతి



మా భవిష్యత్తును తీర్చిదిద్ది మా జీవితాలకు బంగారు బాట వేసిన

మహోన్నత వ్యక్తి, మా ఇంటి దైవం

**స్వర్గీయ శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డి గారు**

స్వర్గస్థులై 08-03-2008 నాటికి నాలుగేళ్లు నిండుతాయి

వారి చతుర్ధ వర్ధంతి సందర్భంగా వారిని

స్మరించుకొంటూ...

కుమారుడు

**సన్నపరెడ్డి శ్రీధర్‌రెడ్డి మరియు కుటుంబ సభ్యులు.**

**కీ॥శే॥ శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డి గారు**

Chairman : **Hotel Simhapuri**, Nellore

Prop. **Esveeaar Distilleries**, Tirupathi

వర్ధంతి కార్యక్రమం

తేది 08-03-2008 శనివారం నాడు అనంతసాగరం మండలం, వరికుంట పాడు గ్రామంలోని మా స్వగృహమునందు మరియు నెల్లూరులోని హోటల్ సింహపురి నందు వర్ధంతి కార్యక్రమం. పేదలకు అన్నదానం జరుగును.

urs

# Real Estate



జాహ్నవి సరోవర్ గ్రీన్‌ఫీల్డ్‌లో నివాసం

SAROVAR GREEN FIELDS

## నేటి మదుపు... రేపటికి రెట్టింపు...



నిజం..

కచ్చితం..!

జాహ్నవి 'బై బ్యాక్' పథకం

వివరాలకు:

9989122638

శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపం

సరోవర్ గ్రీన్‌ఫీల్డ్స్‌లో భూమి కొనండి. రెండేళ్ల తర్వాత రెట్టింపు డబ్బు పొందండి.



**Dr. Ln. Bhargava Ram Sarvepalli**
Chairman & Managing Director

venture from :

JAHNAVI

**Jahnavi Infrastructures (P) Ltd.**

Flat No. 102, 'A' Block, Maheswari Towers, Opp. Music World,
Road No.1, Banjara Hills, Hyderabad - 34.
E-mail : jahnavi_realtors@yahoo.co.in
web: www.jahnaviinfrastructures.com


Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.